యోబు 15వ అధ్యాయము

1 అప్పుడు తేమానీయుడైన ఎలీఫజు ఈలాగున ప్రత్యుత్తరమిచ్చెను –
2 జ్ఞానముగలవాడు నిరర్థకమైన తెలివితో ప్రత్యుత్తరమియ్య దగునా? తూర్పుగాలితో తన కడుపు
నింపుకొనదగునా?
3 వ్యర్థసంభాషణలచేత వ్యాజ్యెమాడదగునా? నిష్ప్రయోజనమైన మాటలచేత వాదింపదగునా?
4 నీవు భయభక్తులను వ్యర్థము చేయుచున్నావు. దేవునిగూర్చిన ధ్యానమును హీనపరచుచున్నావు.
5 నీ మాటలవలన నీ పాపము తెలియబడుచున్నది. వంచకుల పలుకులు నీవు పలుకుచున్నావు.
6 నేను కాదు నీ మాటలే నీ దోషమును స్థాపించుచున్నవి నీ పెదవులే నీ మీద సాక్ష్యము పలుకుచున్నవి.
7 మొదట పుట్టిన పురుషుడవు నీవేనా? నీవు పర్వతములకు ముందుగా పుట్టినవాడవా?
8 నీవు దేవుని ఆలోచనసభలో చేరియున్నవాడవా? నీవు మాత్రమే జ్ఞానవంతుడవా?
9 మేము ఎరుగనిది నీవేమి యెరుగుదువు? మేము గ్రహింపనిది నీవేమి గ్రహింతువు?
10 నెరసిన వెంట్రుకలు గలవారును చాలా వయస్సు మీరిన పురుషులును మాలో నున్నారు
నీ తండ్రికంటెను వారు చాల పెద్దవారు.
11 దేవుడు సెలవిచ్చిన ఆదరణ నీకు తేలికగా నున్నదా?ఇట్లు నీతో మృదువుగా పలుకబడిన వాక్యము
తేలికగా నున్నదా?
12 నీ హృదయము ఏల క్రుంగిపోయెను?నీ కన్నులు ఏల ఎఱ్ఱబారుచున్నవి?
13 దేవునిమీద నీవేల ఆగ్రహపడుచున్నావు?నీ నోటనుండి అట్టి మాటలేల రానిచ్చుచున్నావు?
14 శుద్ధుడగుటకు నరుడు ఏపాటివాడు?నిర్దోషుడగుటకు స్త్రీకి పుట్టినవాడు ఏపాటివాడు?
15 ఆలోచించుము ఆయన తన దూతలయందు నమ్మికయుంచడు. ఆకాశ వైశాల్యము ఆయన దృష్టికి
పవిత్రముకాదు.
16 అట్లుండగా హేయుడును చెడినను నీళ్లు త్రాగునట్లు దుష్క్రియలు చేయువాడును మరి అపవిత్రుడు గదా.
17 నా మాట ఆలకింపుము నీకు తెలియజేతును నేను చూచినదానిని నీకు వివరించెదను.
18 జ్ఞానులు తమ పితరుల యొద్ద నేర్చుకొని మరుగుచేయక చెప్పిన బోధను నీకు తెలిపెదను.
19 అన్యులతో సహవాసము చేయక తాము స్వాస్థ్యముగా పొందిన దేశములో నివసించిన
జ్ఞానులు చెప్పిన బోధను నీకు తెలిపెదను.
20 తన జీవితకాలమంతయు దుష్టుడు బాధనొందును హింసకునికి ఏర్పడిన సంవత్సరములన్నియు వాడు
బాధనొందును.
21 భీకరమైన ధ్వనులు వాని చెవులలో బడును, క్షేమ కాలమున పాడుచేయువారు వానిమీదికి వచ్చెదరు.
22 తాను చీకటిలో నుండి తిరిగి వచ్చెదనని వాడు నమ్మడు వాడు ఖడ్గమునకు ఏర్పరచబడినవాడు.

23 అబ్బా, ఆహారమెక్కడ దొరుకునని దానికొరకు తిరుగులాడును. అంధకారదినము సమీపించుచున్నదని
వానికి తెలియును.
24 శ్రమయు వేదనయు వానిని బెదరించును. యుద్ధము చేయుటకు సిద్ధపడిన రాజు శత్రువుని
పట్టుకొనునట్లు అవి వానిని పట్టుకొనును.
25 వాడు దేవునిమీదికి చేయి చాపును సర్వశక్తుడగువానిని ధిక్కరించి మాటలాడును.
26 మూర్ఖుడై ఆయనను మార్కొనును తన కేడెముల గుబకలతో ఆయనమీదికి పరుగెత్తును.
27 వాని ముఖము క్రొవ్వుపట్టియున్నది వాని చిరుప్రక్కలపైని క్రొవ్వుకండలు పెరిగియున్నవి.
28 అట్టివారు పాడైన పట్టణములలో నివసించుదురు ఎవరును నివసింపకూడని యిండ్లలో
దిబ్బలు కావలసియున్న యిండ్లలో నివసించెదరు
29 కావున వారు భాగ్యవంతులు కాకపోదురు వారి ఆస్తి నిలువదు. వారి సస్యసంపద పంట బరువై నేలకు
వంగదు
30 వారు చీకటిని తప్పించుకొనరు అగ్నిజ్వాల వారి లేతకొమ్మలను దహించును దేవుని నోటి ఊపిరిచేత
వారు నాశనమగుదురు .
31వారు మాయను నమ్ముకొనకుందురు గాక; వారు మోసపోయినవారు మాయయే వారికి ఫలమగును.
32 వారి కాలము రాకముందే అది జరుగును అప్పుడే వారి కొమ్మ వాడిపోవును.
33 ద్రాక్షచెట్టు పిందెలు రాల్చునట్లు ఆయన వారిని రాల్చును.ఒలవ చెట్టు పువ్వులు ఆల్చునట్లు ఆయన వారిని
రాల్చును.
34 భక్తిహీనుల కుటుంబము నిస్సంతువగును.లంచగొండుల గుడారములను అగ్ని కాల్చివేయును
35 వారు దుష్కార్యమును గర్భమున ధరించి పాపముకందురువారి కడుపున కపటము పుట్టును.

Job 15

[1]Then answered Eliphaz the Temanite, and said,

[2]Should a wise man utter vain knowledge, and fill his belly with the east wind?

[3]Should he reason with unprofitable talk? or with speeches wherewith he can do no good?

[4]Yea, thou castest off fear, and restrainest prayer before God.

[5]For thy mouth uttereth thine iniquity, and thou choosest the tongue of the crafty.

[6]Thine own mouth condemneth thee, and not I: yea, thine own lips testify against thee.

[7]Art thou the first man that was born? or wast thou made before the hills?

[8]Hast thou heard the secret of God? and dost thou restrain wisdom to thyself?

[9]What knowest thou, that we know not? what understandest thou, which is not in us?

[10]With us are both the grayheaded and very aged men, much elder than thy father.

[11]Are the consolations of God small with thee? is there any secret thing with thee?

[12]Why doth thine heart carry thee away? and what do thy eyes wink at,

[13]That thou turnest thy spirit against God, and lettest such words go out of thy mouth?

[14]What is man, that he should be clean? and he which is born of a woman, that he should be righteous?

[15]Behold, he putteth no trust in his saints; yea, the heavens are not clean in his sight.

[16]How much more abominable and filthy is man, which drinketh iniquity like water?

[17]I will shew thee, hear me; and that which I have seen I will declare;

[18]Which wise men have told from their fathers, and have not hid it:

[19]Unto whom alone the earth was given, and no stranger passed among them.

[20]The wicked man travaileth with pain all his days, and the number of years is hidden to the oppressor.

[21]A dreadful sound is in his ears: in prosperity the destroyer shall come upon him.

[22]He believeth not that he shall return out of darkness, and he is waited for of the sword.

[23]He wandereth abroad for bread, saying, Where is it? he knoweth that the day of darkness is ready at his hand.

[24]Trouble and anguish shall make him afraid; they shall prevail against him, as a king ready to the battle.

[25]For he stretcheth out his hand against God, and strengtheneth himself against the Almighty.

[26]He runneth upon him, even on his neck, upon the thick bosses of his bucklers:

[27]Because he covereth his face with his fatness, and maketh collops of fat on his flanks.

[28]And he dwelleth in desolate cities, and in houses which no man inhabiteth, which are ready to become heaps.

[29]He shall not be rich, neither shall his substance continue, neither shall he prolong the perfection thereof upon the earth.

[30]He shall not depart out of darkness; the flame shall dry up his branches, and by the breath of his mouth shall he go away.

[31]Let not him that is deceived trust in vanity: for vanity shall be his recompence.

[32]It shall be accomplished before his time, and his branch shall not be green.

[33]He shall shake off his unripe grape as the vine, and shall cast off his flower as the olive.

[34]For the congregation of hypocrites shall be desolate, and fire shall consume the tabernacles of bribery.

[35]They conceive mischief, and bring forth vanity, and their belly prepareth deceit.